క్లుప్తంగా

'ముహూర్త మాణిక్య' గ్రంథం ఆవిష్కరణ

ముహూర్త మాణిక్య గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న గాయత్రీ దేవీరామన్

బోట్‌క్లబ్: కాకినాడకు చెందిన పంచాంగకర్త సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి మూడు భాషల్లో రూపొందించిన 'ముహూర్త మాణిక్య' గ్రంథాన్ని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రోలాజికల్ సైన్సెస్ సీనియర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గాయత్రీ దేవీరామన్ ఆవిష్కరించారు. బెంగుళూరులో నిర్వహించిన విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ వేదిక ఈ గ్రంథాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ రచయిత జ్యోతిష్య విశారద పాలపర్తి శ్రీకాంత్ శర్మ గంథంలోని అంశాలపై విశ్లేషించారు. రచయిత సరిపెల్లకు సంఖ్యాసాముద్రిక వాస్తు జ్యోతిష్య అంశాలైన ఓరియంటల్ లిటరేచర్‌ల్లో డాక్టరేట్లు లభించాయన్నారు. ఉపనిషత్తుల పురాణాల్లో ఉన్న జ్యోతిష్య విజ్ఞానాంశాలపై సమాజానికి ఉపయోగపడేలా ఆయన పుస్తకాలు తీసుకొస్తున్నారని కొనియాడారు.

18న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కాకినాడ రూరల్: మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఈనెల 18న గురువారం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ పి.సతీష్ తెలిపారు. ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి అధ్యక్షత ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సమావేశ హాలులో నిర్వహించనున్న సమావేశంలో ప్రతిపాదిత పనులపై సమీక్షతో పాటు ఉపాధి హామీ పనుల ఆమోదం తదితర అంశాలపై చర్చిస్తారని సోమవారం ఆయన తెలియజేశారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

తూరంగి ఏఎస్ఆర్ కాలనీకి నీరు సరఫరా చేయాలని ఆందోళన చేస్తున్న స్థానికులు

కాకినాడ రూరల్: మండలంలోని ఏఎస్ఆర్ కాలనీ వాసులకు పైప్‌లైన్ ద్వారా కార్పొరేషన్ నుంచి రక్షిత నీటిని అందివ్వాలని కోరుతూ రెండో రోజు సోమవారం ఆందోళన చేపట్టారు. అప్పటి వరకు చొల్లంగి ప్రాంతానికి ఏఎస్ఆర్ కాలనీ మీదుగా వేస్తున్న పైపులైన్ పనులు నిలుపుదల చేయాలని బాలయోగి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టరు హరేంధిరప్రసాద్‌కు వినతిపత్రం అందించి, తాగునీటి సమస్యను తెలియజేశారు. కార్యక్రమంలో అజయ్ కుమార్, రాజాన సత్యనారాయణ, కనితి అమ్ములు, జవ్వాది అప్పలరాజు, చొల్లంగి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

17న సీతారామస్వామి కల్యాణం

బోట్‌క్లబ్: స్థానిక మెయిన్‌రోడ్డులోని సీతారామస్వామి ఆలయంలో ఈ నెల 17న ఉదయం 9 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కేవీవీ వేణుగోపాల్ సోమవారం తెలిపారు. భక్తులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

పడకేసిన పారిశుధ్యం

- రూరల్ మండలంలోని పంచాయతీల్లో అరకొరగా పారిశుధ్య కార్మికులు
- వీధుల్లో తాండవిస్తున్న అపరిశుభ్రత
- చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోయిన డ్రెయినేజీలు
- వర్షాలకు వ్యాధులు ప్రబలే ప్రమాదం

పండూరులో ఖాళీ ప్రదేశంలో విడిచిపెడుతున్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు

కాకినాడ రూరల్: వేసవి ఎండల తీవ్రత తగ్గుముఖంతో ఉపశమపం పొందుతున్న పల్లె ప్రజలకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయి. వానా కాలంలో గ్రామాల్లో సరైన పారిశుధ్య చర్యలు లేకపోతే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈగలు ముసిరే తినుబండారాలు, కలుషిత తాగునీటి వలన ప్రజలు అతిసార వ్యాధిన బారిన పడే అవకాశం ఉంది. దీనికి తోడు దోమలు విజృంభిస్తే ప్రజలు డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులతోపాటు వైరస్ సంబంధిత జ్వరాలు, బోదకాలు వ్యాధిన బారిన పడే ప్రమాదం ఉంది.

అంతంత మాత్రంగానే పారిశుధ్యం

జిల్లా కేంద్రం కాకినాడకు ఆనుకుని విస్తరించి ఉన్న రూరల్ మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. మండల పరిధిలో మొత్తం 18 గ్రామాలు ఉన్నాయి. వీటిలో రమణయ్యపేట, ఇంద్రపాలెం, వాకలపూడి, వలసపాకల, తూరంగి, చీడిగ గ్రామాలు పెద్దవి. వీటిని కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేయడంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగడం లేదు. కోర్టు కేసులు, ఇతర కారణాలు వలన ఆయా గ్రామాలు విలీనం కాలేదు. దీంతో అవి పంచాయతీలుగానే కొనసాగుతున్నప్పటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. పంచాయతీల్లో పని చేస్తున్న కొద్దిమంది పారిశుధ్య సిబ్బందికి జీతాలు సక్రమంగా ఇచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలం దాదాపుగా ముగియడంతో రానున్న వార్షాకాలంలో గ్రామాల్లో పరిశుభ్రత చాలా అవసరం. అపరిశుభ్రత నెలకొంటే ప్రజలు వ్యాధుల బారినపడి ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

వీధుల్లో పేరుకుపోతున్న చెత్త

గ్రామాల్లోని వీధుల్లో చెత్త పేరుకుపోతోంది. అరకొర పారిశుధ్య సిబ్బందితో చెత్త తొలగింపు ప్రయత్నం చేస్తున్నా పూర్తి స్థాయిలో పనులు జరగడం లేదు. దీనికి తోడు సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించకుండా గ్రామ శివార్లు, పంట కాలువలు, డ్రెయినేజీల వద్ద వేస్తున్నారు.

డ్రెయినేజీల్లో పేరుకుపోతున్న మురుగునీరు, సిల్ట్

వర్షాకాలంలో వర్షపు నీటితో పాటు మురుగు పోయేందుకు డ్రెయినేజీలను శుభ్రంగా ఉంచాలి. డ్రెయినేజీలు పూడిక (సిల్ట్)తో నిండిపోవడంతో మురుగునీరు ముందుకు పారడం లేదు. కొన్ని చోట్ల కుళాయి పైపులను డ్రెయినేజీల వెంబడి ఏర్పాటు చేశారు. పైపులైన్‌కు లీకేజీలు ఏర్పడితే మురుగు కలిసి కలుషిత జలాలు కుళాయిల ద్వారా ప్రజలకు సరఫరా అయ్యే ప్రమాదం ఉంది. రమణయ్యపేటలోని పలు ప్రాంతాల్లో డ్రెయినేజీల్లో మురుగు నీరు నిలిచిపోతుండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

రమణయ్యపేటలో కొత్త చేపల మార్కెట్ షెడ్ల సమీపంలో పూడుకుపోయిన డ్రెయినేజీలో ముందుకు పారని మురుగునీరు

డ్రెయినేజీల్లో పూడిక తొలగించాలి

డ్రెయినేజీలో పూడిక తొలగించాలి. మురునీరు నిలిచిన ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపించి ఇబ్బంది పడుతున్నాం. వర్షాలు కురిస్తే అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. వీధుల్లో, డ్రెయినేజీల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి, పారిశుధ్యం మెరుగ్గా ఉంచాలి.

– మోకా కృష్ణంరాజు, రమణయ్యపేట

వ్యాధులపై అప్రమత్తం

వర్షాలు ప్రారంభమవుతుండడంతో గ్రామాల్లో నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. డ్రెయినేజీలు పూడికతీతతో పాటు మెరుగైన పారిశుధ్యం కోసం బ్లీచింగ్ చల్లించేందుకు చర్యలు తీసుకుంటాం.

– శ్రీరామాంజనేయులు, డిప్యూటీ ఎంపీడీఓ, కాకినాడ రూరల్

నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

పంచాయతీ కార్యదర్శుల శిక్షణలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రసాదరావు

సామర్లకోట: పంచాయతీ కార్యదర్శులు తమ విధుల్లో నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం ద్వారా ఉద్యోగోన్నతులు పొందడానికి అవకాశం ఉంటుందని స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ కేఎన్‌వీ ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని గ్రేడ్– 4, 5 పంచాయతీ కార్యదర్శులకు ఆరు రోజుల పాటు నిర్వహించే శిక్షణను ఆయన ప్రారంభించారు. ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో నిత్యం ప్రతి ఉద్యోగి కొత్త విషయాలు తెలుసుకోవాల్సి ఉందన్నారు. దీనికి శిక్షణలు ఎంతో దోహదపడతాయని అన్నారు. పంచాయతీరాజ్‌లోని అన్ని స్థాయిలో ఉద్యోగుల మధ్య ఐక్యత, సహకారం అవసరమని సూచించారు. ఈ శిక్షణకు సంబంధించిన మెటీరియల్‌ను పంచాయతీ కార్యదర్శులకు ఆయన అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ జి.రమణ, ఫ్యాకల్టీలు శేషుబాబు, చిన్నబ్బులు, నిహారిక, రాజశ్రీ, జగన్నాథం, ఎం.చక్రపాణిరావు, కొల్లేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రంగ కార్మికులకు శిక్షణ

మత్స్యశాఖ సాంకేతిక పరిజ్ఞాన సంస్థ (ఎస్ఐఎఫ్‌టీ)లో చేపలు, రొయ్యల ప్రాసెసింగ్ కార్మికులకు శిక్షణ

కాకినాడ రూరల్: స్థానిక స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ(ఎస్ఐఎఫ్‌టీ)లో చేపలు, రొయ్యలు ప్రాసెసింగ్ చేసే కార్మికులకు మూడు రోజుల శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణలో సీ ఫుడ్ విలువ గొలుసు, ప్రస్తుత కార్మికుల చట్టాల్లోని ముఖ్యమైన అంశాలపై పీఎంఎంఎస్‌వై, ఎన్ఎఫ్‌డీబీ సంయుక్త ఆధ్వర్యంలో స్వాడ్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని మత్స్యశాఖ కమిషనర్ రమాశంకర్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టరు అంజలి ప్రారంభ ఉపన్యాసంగా కార్మిక చట్టాలు, ఫిష్ వేల్యూ చైన్ తదితర అంశాలు వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ దేవానందం తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో డాక్టర్ రమేష్ చంద్ర మృతి

డాక్టర్ రమేష్ చంద్ర (ఫైల్)

కాకినాడ క్రైం: కాకినాడ ఆర్ఎంసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జీజీహెచ్ ఆర్థోపెడీషియన్ డాక్టర్ శొంఠి రమేష్ చంద్ర (61) హఠాన్మరణం చెందారు. స్థానిక వైద్య నగర్‌లో ఓ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న ఆయన ఆదివారం అర్ధరాత్రి తీవ్ర గుండె పోటుకు గురయ్యారు. పెద్ద కుమారుడు ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే రమేష్ చంద్ర మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. డాక్టర్ రమేష్ చంద్రకు భార్య మల్లీశ్వరి, కుమారులు శివరామ్ హేమంత్, శశిధర్ పవన్‌కళ్యాణ్‌కుమార్ ఉన్నారు. 1997లో జరిగిన ఓ కారు ప్రమాదంలో డాక్టర్ రమేష్ చంద్ర రెండు కాళ్లకు తీవ్రగాయాలై నడవలేని స్థితికి చేరుకున్నారు. అప్పటి నుంచి ఆయన వాకర్ సాయంతోనే విధులకు హాజరవుతూ రోగులకు వైద్య సేవలందిస్తున్నారు. కుమారులిద్దరూ ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీ కోసం సిద్ధమవుతున్నారు. ఆయన మృతికి వైద్య సంఘాల నాయకులు, సహోద్యోగులు సంతాపం తెలిపారు.

కలెక్టర్‌కు ల్యాప్‌టాప్‌ల అందజేత

కలెక్టర్‌కు ల్యాప్‌ట్యాప్‌లు అందజేస్తున్న ఇసుజు మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ మేనేజర్ మురళి

బోట్‌క్లబ్: ఇసుజు మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సోమవారం కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు 8 ల్యాప్‌టాప్‌లను కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ మురళి అందించారు. ల్యాప్‌టాప్‌లను విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

గొల్లప్రోలు (పిఠాపురం రూరల్): సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ అన్నారు. గొల్లప్రోలు సెంటర్‌లో ప్రజలకు వివిధ అంశాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సైబర్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్లు, ఫేక్ కస్టమర్ కేర్ నంబర్లు, సోషల్ మీడియా ప్రకటనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధికారిక వెబ్‌సైట్లు, యాప్‌లు మాత్రమే ఉపయోగించాలని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా కార్డుల వివరాలు ఎవరితోనూ పంచుకోరాదన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారమివ్వాలని, సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే సైబర్ నేరాలను సమర్ధవంతంగా అరికట్టగలమన్నారు.

సర్ పకడ్బందీగా అమలు చేయండి

ఈఆర్వో సుధాకర్

సమావేశంలో పాల్గొన్న నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సుధాకర్, అధికారులు



కాకినాడ రూరల్ స్వామినగర్‌లో సర్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మల్లిబాబు

కాకినాడ లీగల్: ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కచ్చితంగా అమలు చేసి, ప్రతి దశను సక్రమంగా నమోదు చేయాలని కాకినాడ అర్బన్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ బీఎల్వోలు, సూపర్‌వైజర్లకు సూచించారు. కాకినాడ అర్బన్ నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంపై సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాల స్వచ్ఛత, ఖచ్చితత్వం కోసం క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణతో పాటు సమర్ధవంతమైన నివేదికల సమర్పణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. బీఎల్వోలు ఇంటింటి సర్వే ద్వారా పంపిణీ చేస్తున్న ఫారాల వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు.

వివరాలు యాప్‌లో నమోదు చేయాలి

ఫారాలు పంపిణీ చేశామని మౌఖికంగా చెప్పడం సరిపోదని, ప్రతి పంపిణీకి సంబంధించిన ఆధారాలు, సంతకాలు, యాప్‌లో నమోదు వంటి అంశాలు పూర్తి స్థాయిలో ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి బీఎల్వో, సూపర్‌వైజర్ రోజుకు కనీసం మూడు సార్లు తమ పరిధిలోని బీఎల్వోలతో సంప్రదింపులు జరిపి, వారి పనితీరును తెలుసుకోవాలన్నారు. వీఆర్వోలు, ఇతర ఫీల్డ్ సిబ్బంది క్షేత్రస్థాయి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.సమావేశంలో అర్బన్ తహసీల్దార్, ఏఈఆర్‌వో జతేంద్ర మాట్లాడుతూ ఫారాల పంపిణీ, స్వీకరణ, నమోదు ప్రక్రియలపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. రాబోయే నెల రోజుల పాటు సర్ కార్యక్రమం కొనసాగనున్న నేపథ్యంలో ప్రతి అధికారి, సిబ్బంది తమ బాధ్యతలను సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్, డీసీపీ కృష్ణారావు, డీటీ గోవిందరాజులు, అధికారులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియ ప్రారంభం

కాకినాడ రూరల్: సర్ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం కావడంతో బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేపట్టారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ పారదర్శకంగా జరగాల్సి ఉండగా రాజకీయ పార్టీల నాయకులు నిశితంగా పరిశీలిస్తున్నాయి. తమ బీఎల్ఏలు ద్వారా అర్హుల ఓట్లు తొలగించకుండా దృష్టి పెడుతున్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో సర్ ప్రక్రియను నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్వో), కాకినాడ ఆర్డీఓ మల్లిబాబు పర్యవేక్షణలో కొనసాగుతోంది. సోమవారం ఉదయం ఆయన కరప మండలంతో పాటు కాకినాడ రూరల్‌లోని సర్పవరం, స్వామినగర్ తదితర ప్రాంతాలను సందర్శించి, బీఎల్వోలు ఫారాలు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఫారం పూర్తి చేసి ఇచ్చిన వారికి రసీదు అందజేయాలని సూచించారు. జూలై 14వరకు కొనసాగనున్న సర్ కార్యక్రమంలో బూత్ స్థాయి అదికారులు ప్రతి ఇంటినీ సందర్శించి సర్వే చేయాలని, ఓటర్లు మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్, అర్బన్ తహసీల్దార్లు కుమారి, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

ప్రతిభావంతులను వారి తల్లిదండ్రులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

సామర్లకోట: ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతిభావంతులను ప్రోత్సహించడం ద్వారా ప్రతి విద్యార్థిలో పోటీతత్వం పెరిగి మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందని పెద్దాపురం మండలం ఆర్బీ కొత్తూరు జిల్లా పరిషత్తు హైస్కూల్ హెచ్ఎం ఎంఎస్‌సీ మూర్తి అన్నారు. పదో తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మెమోంటోలు, నగదు బహుమతి అందజేసి సోమవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఆయా సెంటర్లలో ఏర్పాటు చేయడంతో తల్లిదండ్రుల్లో ఆసక్తి పెరిగి ఆయా పాఠశాలలో చిన్నారులను చేర్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సాధిస్తున్న ఉత్తీర్ణతకు తగిన ప్రచారం లభించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ చిన్నా, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి దొరబాబు, మన్యం ప్రసన్నకుమార్, మాజీ ఎంపీటీసీ కల్లూరి శ్రీను, ఉండవిల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై శ్రద్ధ చూపండి

సామర్లకోట: ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన బస్సుల ఫిట్ నెస్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా మానవ హక్కుల సంఘ అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ అన్నారు. సోమవారం ఆయన పెద్దాపురం ఆర్డీఓ కార్యాలంలో ఏఓ కేవీ మాధవరావుకు, పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డికి స్కూల్ బస్సుల పిట్‌నెస్‌పై వినతిపత్రాలు సమర్పించారు. స్కూల్ బస్సులు సక్రమంగా లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, అటువంటి సమయంలో అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న ఆటోల్లో విద్యార్థులను పరిమితి సంఖ్యలో తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఇన్‌చార్జి కమిషనర్ సత్యనారాయణకు సమస్య తెలియజేస్తున్న మహిళ

కాకినాడ లీగల్: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ ఆదేశించారు.సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. వివిధ అంశాలపై 15 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డీసీసీ కృష్ణారావు, ఈఈ కనకరావు, టీపీఆర్ఓ శైలజ, మేనేజర్ శిరీష్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

BUSINESS OFFER



■ స్థిరాస్తులపై అన్ని తరగతుల వారికి మార్టిగేజ్ లోన్స్, స్థిరాస్తి లోన్ ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ప్రత్యేకంగా Govt. Emp. రిటైర్డ్ పెన్సనర్స్‌కు పర్సనల్ లోన్స్. నో సిబిల్, No IT. ఆయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ఫోన్ : 93969 99669 [V- 15483]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్)100%జెన్యూన్ ✆8142292071 [B-155]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక

సాక్షి, తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

ROSARB RAJAHMUNDRY
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102.
ఫోన్: 0883-2490509. Email : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తం	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము లాంఛనాత్మకంగా / భౌతికం
1. శ్రీ మేడిది లక్ష్మి వాణి (ఋణగ్రహీత), భర్త: మేడిది సూరిబాబు, డి.నెం 21-16-4, సీరంగు వీధి, వెంకట్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533003. 2. శ్రీ మేడిది సూరిబాబు (సహ-ఋణగ్రహీత), తండ్రి: మేడిది సూర్యనారాయణ, డి.నెం 21-16-4, సీరంగు వీధి, వెంకట్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533003. అకౌంట్ నెం.లు. 75870600004851 మరియు 75870600004854.	కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేచర్లపేట ఏరియా